ఆంధ్రవాహిని (అట్టావా) నిర్వహించిన 1988 శ్రీరామనవమి కథల పోటీలో సాధారణ ప్రచురణకి ఎన్నికైన కథ



# అబ్సర్డ్

ప్రతివాడి 'మోహన్ శ్రీ' నివాస రావు

నా పక్కగా వచ్చి కూర్చున్నాడు అతను. నేను తలతిప్పి అతని వైపు చూశాను. అతను చిన్నగా నవ్వాడు నా కళ్ళల్లోకి చూస్తూ. నేను ఇటువైపు తల తిప్పేసుకున్నాను.

'హలో' పలకరించాడతను. ఇక తప్పదన్నట్టుగా అతని వైపు తిరిగి ఏమిటన్నట్టు చూశాను.

'మీరు నాకో సహాయం చెయ్యగలరా' అడిగాడతను నన్ను. నాకు నవ్వొచ్చింది. నా పరిస్థితి పూర్తిగా తెలిస్తే అతనలా అడగడేమో. అయినా ఏమిటన్నట్టుగా చూసానతని వైపు.

'మీరు నన్ను హత్యచేయాలి' అన్నాడతను మామూలుగా.

నాకు పక్కలో బాంబు పేలినట్లనిపించింది. ఇతనేమైనా పిచ్చివాడా అన్నట్టు చూశానతని వైపు.

అతను నా వైపే చూస్తున్నాడు. అయితే అతని పెదవులపై ఇందాకటిలా నవ్వులేదు. తను చెప్పేది నిజమే అన్నట్టుగా వుంది అతని చూపు. నాకెందుకో ఒక్కసారిగా ఒళ్ళు జలదరించింది అతని కళ్ళల్లోకి చూస్తుంటే.

అతను చిన్నగా దగ్గి చెప్పాడు.

'అవును, మీరు నన్ను హత్యచెయ్యాలి. ఇదే మీరు నాకు చేయవలసిన సహాయం. ఇందుకు గాను నేను నా ఆస్తివంతటని అంటే సుమారు ఇరవై లక్షలు మీకు యిస్తాను'

నన్నెందుకో ఒక్కసారిగా భయం ఆవరించింది. అక్కడినుంచి లేచి పారిపోవాలనిపించింది. కానీ, ఏ కారణంగానో నేనాపని చెయ్యలేకపోతున్నాను.

ఇంతలో అతనన్నాడు.

'మీ గురించి నాకంతా తెలుసు. అంటే మీ డిగ్రీ పూర్తయి మూడేళ్ళయిన విషయం, మీకు ఉద్యోగం లేని విషయం, మంచం మీద వున్న మీ అమ్మగారి అనారోగ్య పరిస్థితి, పెళ్ళికెదిగి కూర్చున్న మీ ఇద్దరు చెల్లెళ్ళ విషయం, మీ తమ్ముడి చదువు విషయమే కాదు, నెలకు రెండొందల యాభై మాత్రం వచ్చే మీ నాన్నగారి పెన్షన్‌తోనే మీరందరూ నెట్టుకొస్తున్నారనే విషయం కూడా!!

నాకాశ్చర్యం వేసింది.- నేనింతవరకూ అతన్ని చూడనైనా చూడలేదు. అటువంటిది అతను నా గురించి వివరాలు పూర్తిగా చెబుతుంటే నేను ఆశ్చర్యపోవడంలో వింతలేదు.

"అయితే మాత్రం నేనతన్ని హత్యచెయ్యడమేమిటి. అంతగా అతనికి చనిపోవాలనుంటే ఆత్మహత్యచెయ చేసుకోవచ్చు గదా" అనుకున్నాను నేను.

'కరెక్ట్. ఆత్మహత్య చేసుకోవచ్చు. కానీ నాకది యిష్టం లేదు. నాకు నన్నింకొకరు హత్య చెయ్యడమే

# కేవలం
# 2 రూ॥ 50 పైసలతో
# మీ అబ్బాయి / అమ్మాయి
# భవిష్యత్తుముడిపడి వుంది.
# నమ్మలేక పోతున్నారా?

ఈ ఏడాది మీ అబ్బాయి / అమ్మాయి
ఏడవ తరగతి చదువుతుంటే
పై మాటలు అక్షర సత్యం

**ఏడవ తరగతి విద్యార్థుల కోసం**

నాయుని కృష్ణమూర్తి సంపాదకత్వంలో నెలనెలా వెలువడే

# మాబడి

పత్రిక కొని చదివితే
మీ చిరంజీవికి చదువు పట్ల
ఆసక్తి అధికం కావచ్చు
దాని ప్రభావం భవిష్యత్తు మీద ఎంతో ఉండడానికి అవకాశం ఉంది.
సంశయించకండి.....

**మీ చిరంజీవి భవిష్యత్తుతో పోలిస్తే**
**2 రూ॥ 50 పైసలు విలువైనవి కావు**

నేడే కొని చదివించండి

**విడిప్రతి వెల : 2 రూ. 50 పైసలు**
**సంవత్సర చందా : 25 రూ.**

ప్రతి చందాదారుడికీ

**విజ్ఞాన దీపిక అనే పుస్తకం ఉచితం. ఉచిత పుస్తకం జూలై 30వ తేదీ లోపల చందా పంపినవారికి మాత్రమే!**

**MABADI**
**CHOWDEPALLE - 517 257 CHITTOOR Dt. A.P.**


యిష్టం' అన్నాడతను.

నాకు ఈసారి ఆశ్చర్యంతో పాటు భయం కూడా వేసింది. ఇతనికి టెలీపతి తెలుసేమో అనే అనుమానం కూడా. లేకపోతే నేను నా మనసులో అనుకున్నది ఇతనికెలా తెలుస్తుంది?

అతను నా ఆలోచనలు చదివినట్టుగా నవ్వి, "చూడండి రఘూ, ఆ విషయాన్ని తరువాత ఆలోచించుకుని ఆశ్చర్యపడవచ్చు. కాని ముందు మీరు నన్ను హత్య చేస్తారో లేదో చెప్పండి" అన్నాడు.

"నేను చెయ్యను" అన్నాను దాదాపు అరచినట్టుగా.

అతను చిన్నగా నవ్వి, "మీకుద్యోగం దొరుకుతుందనే నమ్మకం మీకే లేదు. అటువంటిది మీ చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు ఎలా చేయగలరు. మీ అమ్మగారిని డాక్టరుకెలా చూపించగలరు. అసలు ఆ రెండు వందల యాభైతో మీ జీవనాన్ని ఎలా నడుపుకోగలరు. అందుకని నా మాట విని నన్ను హత్య చెయ్యడానికి ఒప్పుకుని ఆ ఇరవై లక్షలు సంపాదించుకోండి" చెప్పాడతను.

'కానీ నేను...నేను ఎలా తప్పించుకోగలను మిమ్మల్ని హత్య చేసి" అన్నాను నేను అతని మాటలకి ఓ విధమైన ట్రాన్స్‌లోకి వెళుతూ.

"గుడ్ అంటే మీరు సగం ఒప్పుకున్నట్టే. మీరు తప్పకుండా తప్పించుకోగలరు. ఎలా అన్నది నేను చనిపోయిన తరువాత మీకె తెలుస్తుంది" అన్నాడతను.

'కాని, ఆ తరువాత డబ్బు...'మధ్యలోనే ఆపేశాను నేను.

'ఓహ్, అదా మీ అనుమానం. ఇదిగో ఈ సూట్‌కేస్ నిండా డబ్బుంది. ఇది ఇరవై లక్షలు. మీరొప్పుకుంటారనే నమ్మకంతో నా ఆస్తివంతా అమ్మేసి, డబ్బు రూపంలో తెచ్చాను. ముందు ఇది తీసుకువెళ్ళి మీ ఇంట్లో వుంచండి. ఆ తరువాత మీరు నన్నెక్కడ ఎప్పుడు హత్య చేయవలసిందీ మిమ్మల్ని మళ్ళీ కలిసి చెబుతాను. ఇక పోదాం పదండి" అని అతను చేతిలోకి సూట్‌కేస్ నా చేతికిచ్చి, బీచ్‌లో నుంచి రోడ్ మీదకు అడుగులు వెయ్యసాగాడు.

కలలో నడుస్తున్నట్టుగా అనుసరించాను నేను.

* * * * *

ఆరోజు రాత్రి నాకు నిద్రపట్టలేదు. ఆలోచనలు!... ఆలోచనలు!... ఆలోచనలు!!

నిజంగా నేను అతన్ని హత్య చెయ్యగలనా. నో... నేను చెయ్యలేను. నా జీవితాంతం కష్టపడినా అతనిచ్చిన ఆ ఇరవై లక్షలు సంపాదించలేకపోవచ్చు. నా చెల్లెళ్ళకు పెళ్ళి చెయ్యలేకపోవచ్చు. నా తల్లి అనారోగ్యాన్ని తగ్గించలేకపోవచ్చు. కానీ, కానీ, అందుకని నేను ఒకరిని హత్య చెయ్యడమా?

నాకు పిచ్చెక్కుతున్నట్టు అనిపించింది.నో... నేని హత్య చెయ్యలేను. ఈసారి అతను నా దగ్గరకు వచ్చినపుడు అతని డబ్బులు అతనికి ఇచ్చి, నేను అతన్ని హత్య చెయ్యలేనని చెప్పేస్తాను. ఆ ఆలోచన వచ్చిన తరువాత నాలోని భయం కొంచెం తగ్గినట్టుగా అనిపించింది. నేను నెమ్మదిగా నిద్రలోకి జారిపోయాను.

* * * * *

అది జరిగిన రెండు రోజుల తరువాత అతను నన్ను మళ్ళీ కలిశాడు. ఈసారి మా ఇంటికొచ్చి నన్ను తను

# ధూమపానం దూరందూరం

## పొగతాగరాదనే నిర్ణయాన్ని బలపరుచుకోండి



ఇటీవల విజయవాడలో జరిగిన ధూమపాన నివారణ శిక్షణ శిబిరంలో పొగతాగడాన్ని నిరోధించేందుకు హిప్నాటిక్ టెక్నిక్స్ నేర్పుతున్న హిప్నాటిస్ట్ టి.ఎస్.రావ్

పొగ త్రాగే అలవాటు మానుకోవాలంటే ముఖ్యంగా మీకు కావల్సింది మోటివేషన్ కారణం. అది చాలా బలవత్తరంగా వుండాలి. మోటివేషన్ మన సబ్ కాన్షస్ మైండ్ మీద ప్రభావం చూపిస్తుంది. తద్వారా స్మోకింగ్ మానుకోవచ్చు.

మీరు శారీరకంగా మంచి ఆరోగ్యవంతులుగా వుండాలని ఆశిస్తారు. పొగ తాగడం మీ ఆరోగ్యానికి భంగకరం అని ఊహించిన మీరు మీ అలవాటుకు స్వస్తి చెప్పాలనుకోండి, మీరు ఎన్నో సంవత్సరాలుగా స్మోక్ చేస్తున్నా, మీ ఆరోగ్యానికి ఏ విధమైన అవరోధం లేదనుకుంటే అది వేరే విషయం. కాని యదార్థానికి ఎక్కువ కాలంపాటు పొగ తాగితే అనారోగ్యానికి కారణ మవుతుందనేది నిర్వివాదాంశం.

సగటున ప్రతి సాధారణ స్మోకర్ రోజుకు ఒక పెట్టె సిగరెట్లు కనీసం తాగుతారు. ఇంకా ఎక్కువగా కూడా తాగవచ్చు. పెట్టె ఖరీదు 4 రూపాయిలు వేసుకుంటే నెలకు 120, సంవత్సరానికి 1440 రూపాయిలు. మీరు పది సంవత్సరాల నుంచి ఈ అలవాటుకు లోనయి వున్నారనుకోండి. అంటే 14,400 రూపాయిలు ఖర్చు పెట్టారన్న మాట. చూశారా అంత డబ్బు సిగరెట్లకు తగలపెట్టకపోతే ఇంటికి సంబంధించిన వస్తువులు ఆ సొమ్ముతో సమకూర్చుకోగలిగేవారు.

మీకు తెలియకపోవచ్చు. పొగ తాగడం వలన ఎంత దుర్వాసన వస్తుందో చెప్పలేం. మీ శ్రీమతికి తెలుస్తుంది, లేదా మీ ఇంట్లో వారికి తెలుస్తుంది. ఇంటి నిండా అగ్గిపుల్లలు, యాష్ ట్రేలు, సిగరెట్ ధూళితో కంపుకొట్టే గుడ్డలు, నలుపెక్కిన మీ పెదవులు - ఒక్కసారి ఆలోచించండి. ఇవన్నీ లేకుంటే మీరు ఎంతో హాయిగా, శుభ్రంగా వుంటారు.

మీరు పొగ తాగడం మానేస్తే మీ వ్యక్తిత్వం ఇంటాబయటా మరింత వున్నత మౌతుంది. మీ చర్మం శుభ్రంగా వుంటుంది. పళ్ళు శుభ్రంగా వాసన లేకుండా వుంటాయి. మీ నాలుకకు మంచి రుచి ఏర్పడుతుంది. శ్వాస స్వచ్ఛంగా వుంటుంది. బాగా నిద్రపడుతుంది. బుద్ధి బాగా పని చేస్తుంది. ప్రొద్దుటే హాయిగా ఆనందంగా నిద్ర లేవచ్చు. దగ్గుట, తుమ్ములు, ఉమ్ములుండవు. ఇవన్నీ కూడా పొగతాగడం మానడం వల్ల ఏర్పడే ప్రయోజనాలే కదా! మీరు మానేస్తే మిగతా వారు కూడా మిమ్మల్ని చూసి మానేయడానికి అవకాశం వుంది. అందువలన మీ ప్రవర్తన ఇతరులకు ఆదర్శ ప్రాయంగా వుంటుంది. వారిలో కూడా మీరు మార్పు తేగల్గిన వారవుతారు.

మీ ఇంట్లో పిల్లలు వుంటే మీరు మరీ జాగ్రత్తగా ఆలోచించాలి. ఆదర్శవంతంగా వుండాల్సిన మీరు పిల్లల ఎదుటే స్మోక్ చేస్తుంటే వారిని పొగత్రాగ వద్దని చెప్పే అవకాశం మీకు వుండదు. కనుక అటువంటి అలవాటుకు మీ పిల్లలు లోనుకాకుండా వుండాలంటే మీరు నాన్ స్మోకర్‌గా మారి తీరాల్సిందే. దుర్లక్షణాలు, వ్యసనాలు పక్కవారికి సోకినంత త్వరగా మంచి గుణాలు సోకవని మీరు ఎరిగినదే.

ఇతరుల బలవంతం మీద మీరు పొగ తాగడంమాని వేయడం కంటే మీకై మీరు మానాలనే నిర్ణయానికి రావాలి. అప్పుడే మీ నిర్ణయం బలంగా వుంటుంది. ఇక ఎప్పుడూ మీరు జీవితంలో పొగ తాగడానికి సాహసించరు. తాగాలనే ఆలోచన కూడా రాదు.

పొగ తాగడం మాని వేయాలనే మీ నిర్ణయం ఇంకా బలపడాలంటే ఈ క్రింది విధంగా అమలు చేయండి.

రాత్రి పడుకునే ముందు, ఉదయాన్నే నిద్రలేచే ముందు ఇక్కడ ఇచ్చిన సజెషన్స్ మనస్సులో ఊహించుకోండి. (కళ్ళు మూసుకుని)

* "నా మానసిక, శారీరక ఆరోగ్యం దృష్ట్యా నేను పొగ త్రాగడం మానాలనే నిర్ణయానికి వచ్చాను"
* "పొగ తాగడం వలన కేన్సర్, గుండె జబ్బులు రావడానికి అవకాశం వుంది"
* నలుగురిలో నేను హుందాగా, నాన్ స్మోకర్‌గా ప్రవర్తిస్తాను.

నాలుగైదు రోజులుపాటు ఈ సజెషన్స్ ఖచ్చితంగా అమలుపరచండి, ఆ తరువాత మీరే సిగరెట్టు అంటే ఏవగించుకుంటారు.

- టి.ఎస్.రావ్

వెంటబెట్టుకుని దగ్గరలోవున్న పార్క్‌కి తీసుకువెళ్ళాడు.

పార్క్‌లో ఒక మూలగా వున్న బెంచిమీద కూర్చున్న తరువాత, "నన్ను ఈ ఆదివారం సాయంత్రం ఆరు గంటలకి 'జగదాంబ జంక్షన్'లో హత్య చెయ్యాలి ఈ కత్తితో" అన్నాడు. అప్పటి వరకు తన జేబులో వున్న బటన్ నైఫ్‌ని చూపిస్తూ.

నా ఒళ్ళు ఒక్కసారిగా భయంతో జలదరించింది. "నేనా పని చెయ్యలేను" అని చెప్పెయ్యమని నా మనసు నన్ను తొందర చెయ్యసాగింది. నేను చెప్పబోతూ అతని కళ్ళల్లోకి చూశాను. నాకు తెలియకుండా నన్నేదో శక్తి ఆజ్ఞాపిస్తున్నట్టనిపించింది ఆ కళ్ళల్లో, నేను మౌనంగా అతని చేతిలోని ఆ బటన్ నైఫ్‌ని తీసుకున్నాను.

"వెరీ గుడ్, నేను రేపు సాయంత్రం ఆరు గంటలకు జగదాంబ సెంటర్లో నీకోసం వెయిట్ చేస్తుంటాను" చెప్పి నవ్వుకుంటూ వెళ్ళిపోయాడతను.

నేను ఆ కత్తిని అలాగే చేతిలో పట్టుకుని చాలాసేపు దానివైపు చూస్తూ వుండిపోయాను. ఆ తరువాత ఒక నిర్ణయానికి వచ్చి అక్కడినుంచి ఇంటివైపు అడుగులు వేశాను.

నేను జగదాంబ సెంటర్‌కి వెళ్ళేటప్పటికి అతను నా కోసం ఎదురు చూస్తున్నాడు. నేను వెళ్ళగానే అతను నా దగ్గరగా వచ్చి, నన్ను చూసి నవ్వుతూ 'మీరు సిద్ధమేనా' అన్నాడు.

నాకేం సమాధానం చెప్పాలో అర్థం కాలేదు. నేను

మౌనంగా చూస్తూ ఊరుకున్నాను.

"ఊ... కమాన్... ఇంకా ఆలోచిస్తారెందుకు" అన్నాడతను నా కళ్ళల్లోకి చూస్తూ.

నాకొక్కసారిగా ఒళ్ళు జలదరించింది. నా కళ్ళల్లోకి చూస్తున్న అతని కళ్ళల్లోకి చూడగానే.

నేను ఒక్క ఉదుటున నా జేబులోంచి ఆ నైఫ్‌ని తీసి దాని బటన్ నొక్కి దానితో అతన్ని ఒక్క పోటు పొడిచాను. ఎర్రని రక్తం నా మీదకు చిమ్మింది. అది చూసిన నేను మరింత పిచ్చిగా కేకలు వేస్తూ ఒకదాని తరువాత ఒకటిగా అతన్ని కత్తితో పొడవసాగాను. అతను పెట్టిన కేకలకి ఆ ప్రదేశమంతా దద్దరిల్లింది. ప్రజలంతా భయభ్రాంతులై దూరంగా పారిపోయి చూడసాగారు.

నేను పొడిచి, పొడిచి అలసిపోయి అలాగే నిలబడి పోయాను. అతని ప్రాణం పోయినట్లుంది. అలాగే క్రిందకు పడిపోయాడు. ఈ లోపు దూరం నుంచి పరిగెత్తుకు వచ్చిన ట్రాఫిక్ పోలీసులు రెండు చేతుల్నీ వెనక్కివిరిచి పట్టుకున్నారు. నేను మౌనంగా చూస్తున్నాను అదంతా. నాకేమిటోగా వుంది. పిచ్చి పిచ్చిగా వుంది. ఏం జరుగుతుందో తెలుస్తున్నా ఏం చెయ్యాలో తెలియని స్థితి. నాకు లీలగా అనిపిస్తోంది. నా మెదడును ఏదో 'శక్తి' ఆక్రమించుకుంటున్నదని.

* * * * *


ఆ తరువాత సంఘటనలన్నీ వెంటవెంటనే జరిగిపోయాయి.

పోలీసులు నన్ను చాలా ప్రశ్నలు అడిగారు. కానీ నేను ఒక్కదానికీ సమాధానం చెప్పలేదు. అసలు నన్నెవరో మాట్లాడనీకుండా చేస్తున్నట్టనిపించసాగింది. నాకు చెప్పాలని వున్నా నా నోరు పెగిలేది కాదు. కానీ అప్పుడప్పుడు నాలో నేను ఏదో మాట్లాడుకుంటూ ఒక్కొక్కసారి పిచ్చిపిచ్చిగా కేకలు వేస్తూ. ఒక్కొక్కసారి స్తబ్ధుగా వుండిపోయేవాడిని. పోలీసు డాక్టరు వచ్చి నన్ను పూర్తిగా పరీక్షించి వెళ్ళారు.

నాన్నగారు వచ్చారు నా దగ్గరికి. అప్పుడు మాత్రం నేను మామూలుగా మట్లాడగలిగాను నాన్నగారితో. నేను జరిగినదంతా చెప్పి, ఆ ఇరవై లక్షలు ఎక్కడ పెట్టింది చెప్పాను. అందుకేనేమో నాన్నగారు నా తరఫున వాదించడానికి పెద్ద లాయరును పెట్టారు.

ఆరోజు పోలీసులు నన్ను కోర్టులో హాజరు పరిచారు. నేను మౌనంగా నుంచుని ఎటో చూస్తున్నాను బోనులో. నాకు జడ్జిగారి వైపు చూడాలని వున్నా నా శరీరం అందుకు సహకరించడం లేదు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారనుకుంటాను. నేను చేసిన హత్య గురించి చెప్పి నాకు ఉరిశిక్షో యావజ్జీవ కారాగార శిక్షో విధించమని కోర్టు వారిని కోరుకున్నారు.

నా తరఫు లాయరుగారు మాట్లాడారు. ఆయన డాక్టరు సర్టిఫికెట్‌ను ఎవిడెన్స్‌గా చూపిస్తూ 'నా క్లయింట్' మానసిక పరిస్థితి బాగులేదని మన డాక్టరు గారు సర్టిఫై చేసి వున్నారు. కావున ఇండియన్ పీనల్




కోడ్ సెక్షన్ 84 ప్రకారం మతిభ్రమణ చెంది వున్నందువల్ల తానేం చేస్తున్నది తెలియని పరిస్థితులలో చేసిన చర్యకు శిక్ష లేదు. అందువలన నా క్లయింట్‌ను నిర్దోషిగా భావించి విడుదల చెయ్యవలసిందిగా కోరుతున్నాను" అని ఆయన వాదన.

ఆ తరువాత రెండు రోజుల్లో నన్ను నిర్దోషిగా విడుదల చేస్తూ తీర్పు చెప్పారు జడ్జిగారు. నన్ను చినవాల్తేరులో వున్న గవర్నమెంట్ మెంటల్ హాస్పిటల్‌కి తీసుకువెళ్ళారు. అయితే ఏ విధంగా జరిగిందో గానీ అప్పటివరకు నాలో వున్న ఏదో శక్తి బయటకు వెళ్ళినట్టుగా అనిపించి, నేను మామూలు పరిస్థితిలోకి వచ్చేశాను. నన్ను ఒక నెలరోజుల తరువాత హాస్పిటల్ నుంచి డిశ్చార్ చేసేశారు.

* * * * *

నేను ఇప్పుడు ఇంటికి వచ్చేశాను. అయినా నన్ను ఆ సంఘటన వెంటాడడం మానలేదు. నేను ఒక మనిషిని క్రూరంగా హత్య చేశానన్నది నా మనసులో బాగా నాటుకుపోయింది.

ఆరోజు సాయంత్రం నేను అతన్ని మొదటిసారిగా కలిసిన రామకృష్ణా బీచ్‌లోకి వెళ్ళి సరిగ్గా అప్పుడు కూర్చున్న చోటనే కూర్చున్నాను సముద్రం వైపు చూస్తూ.

ఓ అరగంట గడిచి వుంటుంది. నా పక్కన ఎవరో కూర్చున్నట్టుగా అనిపించి, తలతిప్పి చూసిన నేను అదిరి పడ్డాను.

నా పక్కన కూర్చుని వున్నది ఎవరో కాదు. అతనే... నిజంగా అతనే...

నావైపు చూసి చిన్నగా నవ్వి 'బాగున్నావా' అడిగాడతను.

నేను భయం, భయంగా తలవూపాను.

'నన్ను హత్య చేసినందుకు నీకు థ్యాంక్స్ చెప్పకుందామని వచ్చాను' అన్నాడతను అదే చిరునవ్వు నవ్వుతూ.

నాకేం మాట్లాడాలో అర్థం కావడం లేదు. అసలు అతనెలా బ్రతికొచ్చాడో కూడా అర్థం కావడం లేదు. నా మొహంలో మారుతున్న భావాల్ని చూసి అతను చిన్నగా నవ్వి, 'తరువాత ఆశ్చర్యపోదువు గానీ. ముందుగా నన్ను హత్య చేసినందుకు థ్యాంక్స్' అన్నాడు.

నేను కొద్దిగా ధైర్యం చేసి అడిగాను అతన్ని "అసలు నన్ను మిమ్మల్నెందుకు హత్య చెయ్యమన్నారని?"

అతను చిన్నగా నవ్వి, 'నేను చేసిన పాపాలకి నాకటువంటి చావే న్యాయమైనదని నేను భావించబట్టి' అన్నాడు.

'మరి ఇప్పుడు, మీరూ... ఇలా' అనుమానంగా అడగబోతున్న నన్ను మధ్యలోనే కట్ చేస్తూ అతనన్నాడు 'నేనిక వస్తాను' అని.

అతను నా పక్క నుంచి లేచి ముందుకు నడుచుకుంటూ వెళ్ళిపోసాగాడు.

నేను విభ్రమంగా అతను వెళ్తున్న వైపే చూస్తుండిపోయాను. అలా కొంతదూరం నడిచిన తరువాత అతను ఒక్కసారిగా అదృశ్యమైపోయాడు. అతన్నే చూస్తున్న నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను. నేను అక్కడివరకు పరుగు పరుగున వచ్చాను. అక్కడి వరకు వున్న అతని పాదాల గుర్తులు ఒక్కసారిగా అక్కడితో ఆగిపోయాయి. అతను మాత్రం అక్కడలేదు.

నేను చాలాసేపు అలాగే నిలబడి చూస్తుండి పోయాను ఆ పాదాల గుర్తులకేసి.

